www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 13 జనవరి 2023
5
అన్నమయ్య



టిడిపి కార్యకర్తలకు 'నల్లారి' పరామర్శ

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు సబ్ జైల్లోని టిడిపి కార్యకర్తల్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి వారిని కలిసి పరామర్శించారు. గురువారం నాయకులు పీలేరుకు వస్తున్నారని తెలిసి పుంగనూరు, పీలేరు నియోజకవర్గాల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు సబ్ జైలు దగ్గరకు చేరుకున్నారు. సబ్ జైల్లోని తమ పిల్లలను చూడ్డం కోసం తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో సబ్ జైల్ వద్దకు తరలి వచ్చారు. తమ పిల్లలపై అన్యాయంగా హత్య, హత్యాయత్నం కేసుల్లో ఇరికించారని వారు తమ గోడును వెళ్ల బోసుకున్నారు. పిల్లల చదువులు, భవిష్యత్తును సర్వ నాశనం చేశారని విలపించారు. తాము కూడా ఎన్నోయేళ్లుగా రాజకీయాలను చూస్తున్నాం, పిల్లలపై కేసులు పెట్టే నీచ, నికృష్టపు రాజకీయాలు తెలియవని, ఎప్పుడూ ఇలాంటివి చూడలేదని వాపోయారు. కిషోర్ కుమార్‌రెడ్డి, రామచంద్రా రెడ్డిలు మాట్లాడుతూ మీరు ఎవ్వరు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, మీకు, మీపిల్లకు, మీ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కొప్పర్తి'కి పైప్‌లైన్

రూ.150 కోట్లతో డిపిఆర్ సిద్ధం
బ్రహ్మసాగర్ నుంచి సరఫరాకు యత్నం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కొప్పర్తి పారిశ్రామికవాడకు నీటి సరఫరా పైప్‌లైన్ పనులకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ప్రభుత్వం రూ.150 కోట్లతో కూడిన పనులకు ఆమోదం తెలిపింది. తాత్కాలిక పైప్‌లైన్ నిర్మాణ పనుల కారణంగా కీ.శే మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌ఆర్ హయాంలోని రూ.450 కోట్లతో అనంతపురం సైన్స్‌సిటీ, బ్రహ్మణీ ఉక్కు పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపకల్పన చేసిన సోమశిల బ్యాక్‌వాటర్ సరఫరా పైప్‌లైన్ మూలన పడింది. ఇటీవలి కాలంలో కొప్పర్తి పారిశ్రామికవాడకు పరిశ్రమల తాకిడి పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం నీటి సరఫరా కల్పనపై దృష్టి సారించింది. ప్రస్తుత ప్రతిపాదిత 33 కిలోమీటర్ల మేర 800 మిల్లీమీటర్ల డయామీటర్ల వ్యాసార్థం కలగిన పైప్‌లైన్‌ల ద్వారా 480 మిలియన్ లీటర్ ఫర్ డే (ఎంఎల్‌డి) నీటిని సరఫరా నిమిత్తం రూపకల్పన చేశారు. 1460 ఎంఎల్‌డి సామర్థ్యం కలిగిన సమ్మర్ స్టోరేజీ సంప్ నిర్మాణ పనులను చేపట్టనున్నట్లు తెలుస్తోంది. తెలుగుగంగ ప్రాజెక్టులో అంతర్భాగమైన బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి ఆర్‌టిపిపికి పైప్ లైన్‌లతో నీటిని సరఫరా చేస్తున్న సంగతి తెలిసిందే. ఆర్టీపీపీతో అవగాహన కుదుర్చుకుని తాత్కాలిక ప్రాతిపదికన నీటి సరఫరా పైప్‌లైన్ ఉపయోగించుకోనున్నారు. రూ.150 కోట్ల డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు పరిశీలన అనంతరం టెండర్ పిలిచి శాశ్వత ప్రాతిదిపకన పూర్తిస్థాయి పైప్ లైన్ నిర్మాణ పనులను చేపట్టనున్నారు. మైదుకూరు-చాపాడు మధ్య నుంచి వెళ్తున్న ఆర్‌టిపిపి పైప్‌లైన్ దగ్గర నుంచి 33 కిలోమీటర్ల మేర తాత్కాలిక పైప్‌లైన్ నిర్మాణ పనులకు రూపకల్పన చేశారు. తాత్కాలిక పైప్‌లైన్ కడప-మైదుకూరు జాతీయ రహదారి వెంబడి కొప్పర్తి పారిశ్రామికవాడకు నీటిని సరఫరా



చేయనున్నారు. ఆర్నెళ్ల కింద నుంచి కొప్పర్తి పారిశ్రామికవాడలో ఏర్పాటైన పరిశ్రమల నీటి అవసరాలకు సబ్ మెర్సిబుల్ బోర్లపై ఆధారపడిన సంగతి తెలిసిందే. కొప్పర్తి పారిశ్రామికవాడకు పెరుగుతున్న పరిశ్రమల నేపథ్యంలో పారిశ్రామిక అవసరాలకు తగిన మేర నీటి సమస్యను పరిష్కారానికి కసరత్తు చేసినట్లు తెలుస్తోంది. కొప్పర్తి పైప్‌లైన్ పనులకు సంబంధించి ఆమోదం తెలిపింది. మార్చి నుంచి కొప్పర్తి పైప్‌లైన్ పనులు చేపట్టడానికి అనుమతి లభించింది. పారిశ్రామిక అవసరాలకు పూర్తిస్థాయిలో నీటి సదుపాయం అందుబాటులోకి వస్తే పారిశ్రామికీకరణ మరింత ఊపందుకునే అవకాశాలు పుష్కలముగా ఉన్నాయనడంలో సందేహం లేదు.

పైప్‌లైన్ పనులకు శ్రీకారం

కొప్పర్తి పారిశ్రామికవాడకు నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటుకు ఆమోదం లభించింది. మార్చి నాటికి పనుల్ని గ్రౌండింగ్ చేస్తాం. ఆర్నెళ్ల నుంచి రెండేళ్లలోపు పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.

- శ్రీనివాసమూర్తి, ఎపిఐఐసి జోనల్ మేనేజర్, కడప.

'రక్తహీనత నివారణపై ప్రత్యేక దృష్టి'

ప్రజాశక్తి - రాయచోటి

రక్తహీనత లేని సమాజ నిర్మాణంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చీఫ్ సెక్రటరీ డాక్టర్ జవహర్‌రెడ్డి అన్నారు. గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ గిరీష్ పిఎస్, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ రక్తహీనత లోపం ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించి వారికి సరైన పోషకాహారం అందించాలన్నారు. గర్భిణులు అనీమియా బారిన పడకుండా ఉండేందుకు పౌష్టికారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా బాలింతలకు, చిన్నపిల్లలు బరువు తక్కువ ఉండడం, చురుకుదనం, ఎదుగుదల లోపం శాతాన్ని తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరైన పోషకాహారాన్ని అందించాలన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలుంటాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని అన్నారు. మనబడి నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో మరుగుదొడ్లు విని యోగంలో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జగనన్న గోరుముద్ద పక్కాగా అమలయ్యేలా డిఇఒలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పీఎంజేఏవై కార్డుల సంబంధించి ఈకేవైసీ వంద శాతం చేయించాలన్నారు. ఎస్‌డిజి లక్ష్యం, ఆరోగ్యం , స్త్రీ, శిశు సంక్షేమం, ప్రభుత్వ పథకాలు అమలు అంశాల్లో ఎస్‌డిజి సూచికలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను అభివృద్ధి పరచడానికి సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను శతశాతం సాధించేందుకు ప్రతి శాఖ తప్పనిసరిగా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్పత్రుల్లో పుట్టిన పిల్లల నమోదు పక్కాగా జరగాలన్నారు. పుట్టిన పిల్లలనుంచి ఒక సంవత్సరంలోపు పిల్లల బర్త్ రిజిస్ట్రేషన్ రికార్డులో నమోదు



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గిరీష, అధికారులు

చేయాలన్నారు. విసి అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలను అరికట్టాలని అధికారులను ఆదేశించారు. బాల్య వివాహాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా ఆదర్శంగా ఉండాలని, ఇందుకు అందరూ సహకరించాలని కోరారు. బాల్య వివాహాలు జరిగితే, వాటిపై సమగ్ర విచారణ చేయాలన్నారు. ముఖ ఆధారిత హాజరు పక్కాగా అమలు చేయాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను గణనీయంగా పెంచాలని డ్వామా పీడీని ఆదేశించారు. ఈనెలాఖరిలోగా ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యానికి చేరుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయంలో ఉద్యోగుల ఖాళీలు, రోస్టర్‌పై తాజా సమాచారాన్ని ఇవ్వాలని విఎస్ డబ్ల్యూఎస్ ఏఓను ఆదేశించారు. సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్యాలను శతశాతం సాధించేందుకు ప్రతి శాఖ తప్పనిసరిగా కృషి చేయాలన్నారు.

సకాలంలో ఆదాయపన్ను రిటర్న్ దాఖలు చేయాలి

ప్రజాశక్తి-రాయచోటి

టిడిఎస్ రిటర్న్‌ను నిర్దేశించిన సమయంలోగా డిడిఒలు, ఉద్యోగులు సరైన పద్ధతిలో దాఖలు చేయాలని ఆదాయపు పన్ను శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆదాయ పన్ను శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో టిడిఎస్, టిసిఎస్ నిబంధనలపై అన్ని శాఖల డ్రాయింగ్ అండ్ డిస్బెర్సుమెంట్ (డిడిఒ) అధికారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయపన్ను రిటర్న్‌లను సకాలంలో దాఖలు చేయాలని పేర్కొన్నారు. లేకుంటే సంబంధిత డిడిఒలపై పెనాల్టీ పడుతుందన్నారు. ఉద్యోగులు తమ వేతనాలపై నెల నెలా ఎంత టాక్స్ పడుతుంది దానికనుగుణంగా టాక్స్ చెల్లింపులు చేయాలన్నారు. మూడు నెలలకు ఒకసారి ఈ ఫైలింగ్ చేయాలని సూచించారు. క్వార్టర్ ఫైలింగ్ ఈ నెల 31 చివరి తేదీ అన్నారు. టిడిఎస్ ఈ ఫైలింగ్ బాధ్యతాయుతంగా సరైన ప్రక్రియలో సకాలంలో చేయాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ఈమెయిల్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. ఉద్యోగులు దాఖలు చేసిన ఆదాయపు పన్ను ఫారంలో పొందుపరచిన ఇంటికిరాయా, పిహెచ్ తదితర ధ్రువపత్రాలు సరీగా ఉండేటట్లు చూసుకోవాల్సిన బాధ్యత డిడిఒలపై ఉందన్నారు. ఉద్యోగులు ఇన్కమ్ టాక్స్ రిటర్న్‌లో ఎన్నో తప్పులతో ఫైలింగ్ చేస్తున్నారని, అలా చేయకుండా సరిగ్గా ఫైలింగ్ చేయాలన్నారు. ఇన్ కమ్ టాక్స్‌లోని 192, 194-సి, 194-హెచ్, 194-జె, 194 ఎల్ ఎ సెక్షన్‌లపై అవగాహన కల్పించారు. ఉద్యోగులు ఈ ఫైలింగ్‌ను ఆలస్యంగా ఫైలింగ్ చేయకుండా నిర్ణీత సమయంలోగా రిటర్నులు దాఖలు చేయాలన్నారు. సమావేశంలో ఆదాయపు పన్ను శాఖ అధికారి రాజశేఖర్, ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాద్, అన్ని శాఖల డిడిఒలు పాల్గొన్నారు.

యథేచ్ఛగా నంబరింగ్ జూదం

- అసాంఘిక కార్యకలాపాలకు కేరాఫ్ అడ్రస్ లక్ష్మీ థియేటర్ ఏరియా
- వేలల్లో డబ్బులు చేతులు మారుతున్న వైనం

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలోని లక్ష్మీ థియేటర్ నిత్యం రద్దీగా ఉంటుంది. కొందరు ఆకతాయిలు ఈ ప్రాంతంలో పట్టపగలే నంబరింగ్ జూదం ఆడుతుంటారు. రోజూ వేలల్లో డబ్బులు చేతులు మారుతున్నాయి. జూదరులు రహదారిపై వచ్చే వాహనాలు బస్సులు, లారీలు, కార్లు వంటి వాహన నంబర్లను రాసుకోవడం వారు కేటాయించుకున్న నంబర్ల సంఖ్య పది ఎవరికి ముందు వస్తే వారికి డబ్బులు ఇవ్వాలని నిబంధనలతో ఈ జూదం జోరుగా సాగుతుంది. కేవలం ఈ జూదం చూసేందుకు, ఆడేందుకు వచ్చిన వారితో ఇక్కడి హోటళ్ల కిటకిటలాడుతుంటాయి. ఇది ఇంత సుల భమా తామూ ఒక నంబర్ వేస్తే పోలా అనే రీతిలో ఈ ఆటపై పలువురు ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో రోజు లక్షల రూపాయల వరకు జరుగు తుందని అక్కడివారు చర్చించుకుంటున్నారు. పట్టణంలో ఈ ఆట జోరుగా సాగుతున్నప్పటికీ పోలీసులు నిద్ర మత్తులో ఉన్నారా అని ప్రజలు గుసగు సలాడుతున్నారు. ఏదైనాప్పటికీ ఈ జూదం మాత్రం చాప కింద నీరుల సాగుతుంది. సులభంగా డబ్బు సంపాదించాలని దుర ఆలోచనతో యువత, లారీ డ్రైవర్లు వారి మొబైల్ ఫోన్లో ఆన్‌లైన్ గేమ్ ఆడి డబ్బు పోగొట్టుకుంటున్నారు. పట్టణంలో అసాంఘిక కార్యకలాపాలు శృతిమించాయని పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది జీవితాలు జూదంతో రోడ్డున పడుతున్నాయని దీనిపై అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



క్షయవ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం అందిస్తున్న జడ్జి రామకృష్ణ

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం : జడ్జి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తోందని వాల్మీకిపురం జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సిహెచ్‌వి రామకృష్ణ అన్నారు. గురువారం స్థానిక కోర్టు ఆవరణంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజా బేగం ఆధ్వర్యంలో క్షయ వ్యాధి గ్రస్తులు 40 మందికి ఆరు నెలలకు సరిపోయే పౌష్టికాహారం కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయ వ్యాధి నివారణకు అనేక కార్యక్రమాలు చేపడుతున్నాయని, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో పలు స్వచ్ఛంద సంస్థలు కూడా వారి వంతు కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. టిబి వ్యాధి సోకితే భయపడాల్సిన అవసరం లేదని, మందులు వాడడం వలన త్వరగా నయం అవుతాయన్నారు. బిడి, సిగరెట్టు, మందు, పొగాకు తదితర దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ సోమశేఖర్, మోహన, పివి నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డెప్ప, ఏజీపీ అశోక్ కుమార్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది నాగిరెడ్డి, మురళి, అమృత, మౌనిక, ప్రత్యూష, సృజన, చందన, రూప, సావిత్రి, పావని, చంద్రకళ, చందుప్రియ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా సహకరించాలని డిఎస్‌పి కేశప్ప తెలిపారు. గురువారం ఓ కళ్యాణ మండపంలో ఆటో డ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రికార్డులు క్రమబద్ధీకరణలో భాగంగా ప్రతి ఒక్కరూ కూడా కంప్యూటర్ ట్రైజేషన్ చేయించాలని, ప్రతి ఒక్క ఆటోపై పోలీసు నెంబరుకలిగి ఉండాలని, ఓవర్ లోడ్ లో వెళ్లడం వల్ల చాలా వరకు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలకు ఇబ్బందులు అవుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ కూడా ట్రాఫిక్ నిబంధనలో పాటించి మదనపల్లెలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణ కోసం అతి త్వరలో షేర్ ఆటోలకు కూడా పార్కింగ్ స్థలాలు ఎంపిక చేస్తామని, ప్రతి ఒక్క ఆటో స్టాండ్ కూడా ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా ఉండాలన్నారు. ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తప్పనిసరిగా యూనిఫామ్, ఐడి కార్డు ధరించాలని, మదనపల్లి పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు, నేరాల నియంత్రణకు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో సుమారు 300 ఆటో డ్రైవర్లు మరియు మదనపల్లి తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మదనపల్లి టూ టౌన్ ఎస్ఐ చంద్రమోహన్, వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి కేశప్ప

విమానాశ్రయంలో భద్రత మరింత కట్టుదిట్టం : డిఐజి

కడప అర్బన్: కడప విమానాశ్రయంలో భద్రత మరింత కట్టుదిట్టం చేయాలని డిఐజి వెంకట్రామిరెడ్డి ఆదేశించారు. గురువారం కడప విమానాశ్రయంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన అంశాలపై ఎస్‌పి అన్బురాజన్‌తో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ విమానాశ్రయ ఆవరణలో పటిష్ట భద్రతా ఏర్పాటు చేయాలని, అక్రమంగా ఎవరూ ప్రవేశించకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ప్రహరీ వెంబడి వాచ్ టవర్లు ఏర్పాటు, రాత్రి పూట లైటింగ్ ఏర్పాటు చేసి నిరంతరం గస్తీ నిర్వహించాలని చెప్పారు. హెచ్చరిక బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

వాల్మీకిపురం: సంక్రాంతి పండుగ పేరిట కోడిపందెం, జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ బిందుమాధవి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండగును పురస్కరించుకొని గ్రామాల్లో ఎవరైనా కోడిపందెం, పేకాట, నాటుసారా తయారి, విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో కోడిపందాలు, జూదాలు నిర్వహించిన వారికి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. ఎవరైనా గ్రామాల్లో అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. తమకు తెల్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గ్రామాల్లో చట్ట వ్యతిరేక జూదాలను నివారించేందుకు సంప్రదాయ క్రీడలైన క్రికెట్, వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, ముగ్గులు, పాటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు వంటివి నిర్వహించి ఇంటిల్లిపాది ఆనందంగా ఉండాలన్నారు.

రాక్షస పాలనతో సంతోషం కరువు : టిడిపి

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలో ప్రభుత్వం సాగిస్తున్న రాక్షస పాలనతో సామాన్యుల కుటుంబాల్లో సంక్రాంతి సంతోషం కరువైందని రాయచోటి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపాలిటీలోని 9, 11వ వార్డులలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, నష్టాలను వివరించారు. మూడున్నర ఇళ్లలో రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. ప్రచార ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు ఒరిగింది శూన్యం అన్నారు. నిత్యావసర సరుకుల ధరలతో పాటు అన్ని రకాల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యుల ఇంట సంక్రాంతి పండుగ సంతోషం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి ఇంటా ప్రజలు పండుగ సంతోషంగా జరుపుకోవాలని లక్ష్యంతో అప్పట్లో చంద్రబాబు నాయుడు సంక్రాంతి కానుక కింద అన్ని రకాల సరుకులు అందించి ఆదుకునే వారన్నారు. నేడు చౌక దుకాణాల ద్వారా కనీసం బియ్యం కూడా సక్రమంగా ఇవ్వడం లేదని ఆరోపించారు. రైతులకు గిట్టుబాటు ధర లేక పంటలు పూర్తిగా నష్టపోయి చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాయచోటి మున్సిపాలిటీలోని వీధులు, డ్రెయినేజీలు చూస్తే చాలా అధ్వానంగా ఉన్నాయని, సిమెంట్ రోడ్లన్నీ గుంతల మయంగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం ఇంటికి పోయినంతవరకు రాష్ట్ర ప్రజలకు మనశ్శాంతి ఉండదని రాబోయే ఎన్నికల్లో



ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొన్న రమేష్‌కుమార్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర భవిష్యత్తును కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ ఎస్.కే.హుస్సేన్, పట్టణ మైనార్టీ అధ్యక్షులు అతావుల్లా, టిడిపి నాయకులు రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి వతన్ నిస్సార్ , రాయచోటి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు వతన్ సలీమ్ ,వీరబద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్ ఎద్దుల లక్ష్మీ ప్రసాద్, సాయి ప్రతాప్, అత్తర్ జావిద్, షేషిజాబీర్, సయ్యద్, మహమ్మద్ జాఫర్, మాజీ కాన్సలర్ మహేబూబ్‌బాష, మాజీ కౌన్సిలర్ మస్తాన్, ఫయాజ్ బాడీ బిల్డర్, షబ్బీర్ అహ్మద్, సయ్యద్ ఫజిల్, సాయి, న్యూ ఆంధ్రముబారక్, టిడిపి రాయఛోటి మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ సాహుద్ బాష, శివారెడ్డి, రెడ్డిబాషా, ముబారక్, ఫయాజ్, ముబారక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడువులోగా రీ సర్వే పూర్తి

- సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్

ప్రజాశక్తి - రాయచోటి

నిర్దేశించిన గడువులోగా రీ సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిసిఎల్‌ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జెసిలను ఆదేశించారు. గురువారం విజయవాడలోని తన కార్యాలయం నుంచి సంబందిత శాఖల కార్యదర్శులతో కలిసి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష (సమగ్ర సర్వే) కార్యక్రమం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్లతో సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ గిరీష పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రౌండ్ ట్రుతింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ పనులకు విఆర్వోలు, విలేజ్ సర్వెంట్లు తప్పకుండా ఉండాలన్నారు. వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక పరిజ్ఞానంతో సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని అధికారులు, సిబ్బంది సమన్వయంతో రే సర్వే కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన ప్రతి పని జాగ్రత్తగా పరిశీలించి చేయాలన్నారు. సర్వేకి సంబంధించి ఎటువంటి సమస్యలున్నా వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలన్నారు. ఫీల్డ్ పిఒఎల్‌ఆర్ జాగ్రత్తగా వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూహక్కు పత్రాలు పరిశీలించి త్వరితగతన పంపిణీ చేయాలన్నారు. ఖాతా కలెక్షన్స్ పెండింగ్ లేకుండా చూడాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీసర్వే కార్యక్రమాన్ని సంబంధిత సిబ్బంది పక్కగా చేపట్టాలన్నారు. జిల్లాలో సర్వేటీం గ్రౌండ్ ట్రూతింగ్, నియమ నిబంధనల ప్రకారం పూర్తి చేయాలన్నారు. రీ సర్వే వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరుగుతుందని సర్వే పనులను అధికారులు బాధ్యతగా తీసుకొని చేయాలన్నారు. రీ సర్వే కార్యక్రమాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. గ్రామాలలో గ్రామ కంఠంకు చెందిన ప్రభుత్వ భవనాలు, రోడ్లు, చెరువులు తదితర వాటి సర్వే పకడ్బందీగా నిర్వహించి ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. జిల్లాలోని సర్వే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి గడువులోగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు.



సంక్రాంతి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మేడా

పట్టణాభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే 'మేడా'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణాభివృద్ధికి కౌన్సిలర్లతోపాటు పురపాలక శాఖ అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మేడా వెంకట మల్లిఖార్జునరెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ ప్రస్తుత శీతాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనలో అలసత్వం వహించకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, కౌన్సిల్లర్లతో పురపాలక పరిధిలోని పలు సమస్యల పైన చర్చించారు. మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ పట్టణాభివృద్ధికి కావలసిన చర్యలు చేపడుతున్నామన్నారు. పట్టణాభివృద్ధే తమ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, పురపాలక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం శుక్రవారం జీసస్ హైస్కూల్‌లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలను ఘనంగా జరపాలని మేడా అధికారులను ఆదేశించారు. ముగ్గుల పోటీలు, మ్యూజికల్ చైర్స్ తదితర పోటీలను నిర్వహించాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం కౌన్సిలర్లు, అధికారులతో కలిసి సంక్రాంతి సంబరాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పట్టణంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఆవరణలో ఉన్న స్టాంప్ వెండర్స్‌ను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. అధిక ధరలకు అమ్ముతున్న వారిని అధికారులు గుర్తించారు. రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు విజిలెన్స్ సిఐ రామకృష్ణ తమ సిబ్బందితో కలిసి స్థానిక సబ్ రిజిష్టర్ కార్యాలయం అవరణంలో అధిక ధరలకు స్టాంపులను అమ్ముతున్న ముగ్గురు లైసెన్స్ దారులు, ఒక ప్రైవేటు వ్యక్తిని గుర్తించి సబ్ రిజిస్ట్రార్‌కు అప్పగించారు. కార్యక్రమంలో విజిలెన్స్ డిఇ లోకేశ్వర్‌రెడ్డి, ఎజి శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి కుంటలో మునిగి హాకీ ఇండియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మృతి

ప్రజాశక్తి - మదనపల్లె అర్బన్

పట్టణంలోని కృష్ణానగర్‌కు చెందిన హాకీ ఇండియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎల్‌జి గిరిరావు(45) నీటి కుంటలో ప్రమాదవశాత్తు మునిగి గురువారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు వలసపల్లి పంచాయతీ బోయకొండ రోడ్‌లోని కృష్ణరాజపురం సమీపంలోని తన భార్య స్నేహితురాలి ఫామ్ హౌస్‌కు వెళ్లారు. సమీపంలోని కుంటలో వారి చిన్నారి ప్రమాదవశాత్తు పడటం గమనించారు. ఆ చిన్నారిని రక్షించేందుకు గిరిరావు నీటి గుంతలోకి దూకాడు. ఆ చిన్నారిని రక్షించి అతను నీళ్లలోనే ఉండిపోయారు. ఆందోళనకు గురైన గిరిరావు భార్య, స్నేహితురాలు కుటుంబాలు చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చారు. నీట మునిగిన గిరిరావును బయటకు తీసుకొచ్చారు. అప్పటికే ఆయన మృతి చెందారు. నిర్ధారించుకొని అక్కడి నుంచి మృతదేహాన్ని ఇంటి వద్దకు చేర్చారు. ఇరుకుటుంబాల్లో విషాదం నెలకొంది. గిరిరావుకు భార్య, కుమారుడు హితేష్ ఉన్నారు. ఆయన స్థానిక బిటి కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం హాకీ ఇండియా రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దిన గిరిరావు మృతి పట్ల హాకీ క్రీడాకారులు ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపిడిఒ

ఇంటి నిర్మాణాల్లో వేగం పెంచండి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - బి.కొత్తకోట

మండలంలోని బడికాయల పల్లి పంచాయతీ, చింతమాకులపల్లి హౌసింగ్ లే అవుట్, గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ శంకరయ్య, హౌసింగ్ ఎఇ లావణ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ జగనన్న గృహనిర్మాణ పథకంలో లబ్ధిదారులందరూ ఆలస్యం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలన్నారు. బిల్లులను సకాలంలో లబ్ధిదారులు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను సహకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సచివాలయ సిబ్బంది చొరవ చూపాలన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించరాదని, సకాలంలో విధులకు హాజరు కావాలని సూచించారు. ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించి సచివాలయ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అభాగ్యులకు అన్నదానం

ప్రజాశక్తి -బి.కొత్తకోట

పట్టణానికి చెందిన బైపాస్ రోడ్డు యువకులు యంగ్ ఇండియా సేవా సమితి సభ్యులు ఆధ్వర్యంలో చాంద్ బాషాలు, జనార్ధన్, మౌలా, రెడ్డి, బిస్కెట్‌ఫిరోజ్, నిరుపేదల ఆకలి తీర్చారు. వివరాల్లోకి వెళితే బి.కొత్తకోట పట్టణంలోని బిసి కాలనీకి చెందిన సి.ఆనంద్ ఇంటిలో జరిగిన శుభకార్యం కార్యక్రమంలో చాలా వరకు భోజనం మిగిలిపోవడంతో అందుబాటులో ఉన్న బైపాస్ రోడ్డు యువకులు యంగ్‌ఇండియా సేవసమితి సభ్యులు కలిసి ఆలేటిపల్లికి వెళ్లే దారిలో గుడారాలు నిర్మించుకొని ఉన్న నిరుపేదలకు బుధవారం రాత్రి ఆహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములో ఏదైనా శుభాకార్యాల్లో ఆహారం మిగిలితే వృధా చేయకుండా మమ్మల్ని సంప్రదిస్తే ఆహారం పేదలకు పంచి పెడతామన్నారు. వివరాలకు 8341897396, 9916073322 మొబైల్ నెంబర్లకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-చిన్నమండెం

సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు పేకాటలు ఆడడం చట్టరీత్యా నేరమని, గ్రామాల లోని ప్రజలు ఎవరైనా ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. ఎస్‌పి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 15 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. సంక్రాంతి పేరుతో ఎలాంటి జూద క్రీడలు ఆడకూడదని హెచ్చరిస్తూ మండల వ్యాప్తంగా మారుమూల గ్రామాలలో సైతం పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. గతంలో పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల జాబితా ఆధారంగా వారిని స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. పండగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన తమకు సమాచారం అందించాలని మండల ప్రజలకు అయన విజ్ఞప్తి చేశారు.

ఎస్ఎఫ్ఐ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ వేసిన కేలండర్ అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి గురువారం అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చొప్పాఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై, విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ కృషి చేయడం అభినందనీయమని అన్నారు. సమాజానికి బాధ్యతగల నాయకులను అందించడంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యపాత్ర పోషిస్తుందని తెలియజేశారు. కేలండర్ సమాజంలో ఉన్నటువంటి ఉన్నతమైన భావాలకు అద్దంపట్టేలా కనివి స్తోందని అన్నారు. ఎస్ఎఫ్ఐకి సహకరిం చడం అంటే సమాజ హితం కోరే ప్రతి ఒక్కరి బాధ్యతగా భావిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఏఐటిఎస్ ఎఒ సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కేలండర్ ఆవిష్కరణలో భాగంగా పట్టణ ఎస్ఐ లక్ష్మీ ప్రసా ద్‌రెడ్డి, గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణతో పాటు వివిధ విద్యాసంస్థల యాజమాన్యాలకు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ సర్వేపల్లి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, పట్టణ నాయకులు కార్తీక్, అఖిల్ పాల్గొన్నారు.



కోనంపేట సచివాలయం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపాలు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

గ్రామ స్వరాజ్యానికి ప్రతిరూపంగా గ్రామ సచివాలయాలు నిలుస్తున్నాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం కోనంపేట గ్రామ సచివాలయ నూతన భవనాన్ని శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటుచేసి దేశంలో ఎక్కడా లేని విధంగా పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా గ్రామస్థాయిలోనే ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ప్రజా అవసరాల నిమిత్తం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా వ్యయ, ప్రయాసలు లేకుండా చేశారన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలను అందచేస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయాలకు కోట్లాది రూపాయలుతో శాశ్విత కార్యాలయ భవనాలను నిర్మించి పల్లెల మార్పుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, మార్కెట్‌యార్డ్‌చైర్మన్ కర్ణపువిశ్వనాథరెడ్డి, ఉపమండల అధ్యక్షుడు సమర సింహారెడ్డి, సర్పంచ్ లక్ష్మి నారాయణ, కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ అమీర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి, సర్పంచ్‌లు వెంకట నారాయణ రెడ్డి, ఎంపిటిసిలు లక్ష్మి నారాయణ, శంకర్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మెమోంటోలు

ప్రజాశక్తి-నందలూరు

క్రీడలను యువత సద్వినియోగం చేసుకోవాలని జడ్‌పిటిసి మాజీ సభ్యులు యల్లటూరు శివరామరాజు అన్నారు. గురువారం అరవపల్లి క్రీడా మైదానంలో ప్రముఖ విద్యావేత్త, టిడిపి నాయకులు చమర్తి జగన్‌మోహన్‌రాజు సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయన పాల్గొన్నారు. సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ టోర్నమెంట్లో ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. అంతేకాకుండా యువతలో సానుకూల దృక్పథం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశం వచ్చినప్పుడు క్రీడల ద్వారా తమ సత్తా చాటాలని వారు తెలిపారు. గురువారం జరిగిన పోటీల్లో హర్షద్ లెవన్స్ విజయం సాధించగా మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌తో పాటు క్రీడాకారులకు మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు సమ్మెట ఉమామహేష్, తోటశివశంకర్, పల్లె గ్రీష్మంత్ రెడ్డి, మాడపూరి శ్రీరాములు, తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్రామని, కొండిశెట్టి సుదర్శన్, లయన్స్ క్లబ్ సభ్యుడు గురు ప్రసాద్, క్రీడాకారులు పాల్గొన్నారు.

మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ ఎ.శ్రీనివాసులు



మంచు వలన రాలిపోయిన మామిడి పూత



ఆకులపై ఏర్పడిన మచ్చ తెగులు

ప్రజాశక్తి-కలికిరి

మామిడి రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం వలన మామిడిలో పూత రాలడం నివారించవచ్చునని కృషివిజ్ఞాన కేంద్ర ఉద్యానశాస్త్రవేత్త డా.ఎ.శ్రీనివాసులు తెలియచేసారు. మామిడిలో పూతకోసం చేయవసిన యాజమాన్య పద్ధతులను పాటించాలని, మారిన వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాల వలన మామిడిలో పూతరావడం ఆలస్యం అవుతుందని, అలాంటి సంధర్భంలో పూత రావటానికి పొటాషియం నైట్రేట్ లేదా మల్టీ-కె10 గ్రా.బోరాన్ 1గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి 15 నుండి 20 రోజులలో రెండు నుండి మూడు సార్లు పిచికారి చేయటం వల్ల పూమొగ్గలు దాదాపు ఒకేసారి చిగురిస్తాయన్నారు. మొగ్గలపై వచ్చే బూడి దతెగులు నివారణకు మాత్రమే పనిచేస్తుందని పూత నియంత్రణలో సుల్ఫర్ పాత్ర ఉండదన్నారు. మామిడిలో పూత మొదలైన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. పూత ఆలస్యమైన తోటల్లో జనవరిలో పూమొగ్గలు వచ్చి విచ్చుకోకముందు ప్లానోఫిక్స్ ను 3 మి.లీ. 15 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే పూత అనేది రాలకుండా ఉండి పిందె కట్టుట పెంచడానికి ఉపయోగపడుతుందని, పూత విచ్చుకోకముందే మొదటి పిచకారిగా ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ. మరియు కార్బెండజిం 1 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయడం వల్ల తేనె మంచు పురుగులను, బంక తెగులును, అంత్రక్నోస్ మచ్చ తెగులును నివారించవచ్చన్నారు. పూత ముందుగా వచ్చిన తోటల్లో జనవరిలో పూత పిందె కట్టడం మొదలవుతుందని, ఆలస్యంగా పూత వచ్చిన తోటల్లో జనవరి చివరి వారంలో పూత పిందె కట్టడం మొదలవుతుందని, ఈ దశలో పూత, పిందెపై బూడిద రంగు బూజు ఏర్పడుతుందన్నారు. ఈ తెగులు ఆశించిన పూత, లేక పిందెలు రాలిపోతాయి. అదేవిధంగా తేనేమంచు పురుగులు పూతను ఆశించినప్పుడు, పూత పూర్తిగా దెబ్బతింటుంది. ఇవి విసర్జించే తేనె వంటి జిగురు పదార్థంపై శిలింద్రాలు పెరుగుతాయి కాబట్టి ఈ దశలో థయోమిథక్సామ్ 3-4 గ్రా. హెక్సకొనజొల్ 20 మి.లి. డైనోకాప్ లేదా ట్రైడిమార్ఫ్ (0.1) 5 గ్రా. 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పిందె బఠాణి సైజు నుండి గోళి సైజు మధ్యలో ఉన్నప్పుడు పిందెరాలడం ఎక్కువగా గమనించవచ్చునని, కావున చెట్లకి నీరు పెట్టడం వలన కొంత వరకు తగ్గించవచ్చు అని తెలియజేసారు. ఈ దశలో ప్లానోఫిక్స్ మందును 3 మి.లీ.15లీటర్ల నీటికి కలిపి ఒకసారి పిచికారి చేయడం ద్వార పిందెలు రాలడాన్ని తగ్గించ వచ్చన్నారు. మామిడి కాయ గోలిసైజ్‌లో ఉన్నప్పుడు మ్యాంగో ఫ్రూట్ ప్రొటెక్షన్ కవర్స్ వాడటం వల్ల కాయ పెరుగుదల తోపాటూ మంచి పురుగులు తెగుళ్ల ఆశించని మంచి నాణ్యమైన దిగుబడి పొంధవచ్చని తెలిపారు.

యువతరానికి స్ఫూర్తి స్వామి వివేకానంద



వివేకానంద చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిడిఒ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఇందులో వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణమూర్తి మాట్లాడుతూ సమాజానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, నేటి యువతరానికి స్వామి వివేకానంద ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. యువత ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ప్రపంచానికి భారతదేశాన్ని మొట్టమొదట పరిచయం చేసిన వ్యక్తిగా కొనియాడారు. నేటి యువతకు ఆయన చేసిన ఉద్బోధ ఎంతో అవసరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతరులు జ్ఞానశేఖర్, ప్రతాప్ రెడ్డి,రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఎంపిడిఒ షబ్బీర్‌అహ్మద్ మాట్లా డుతూ యువతను అద్భుతంగా ప్రభావితం చేసిన వివేకానందుని బోధనలు, భావాలు ముందు తరాల వారికి అందించి తద్వారా పటిష్టమైన యువతను రూపొందించడమే యువజన దినోత్సవంలోని అంత రార్థమన్నారు. 1893 సెప్టెంబర్‌లో అమెరికాలోని చికాగోలో జరిగిన మహా సభల్లో ఆయన చేసిన ప్రసంగం నేటికీ ప్రపంచ దేశాలంతట ప్రతి ధ్వనిస్తోందన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు ప్రభుచరణ్, ఉపాధి హామి సిబ్బంది చిన్నప్ప, శ్రీనివాసులు రెడ్డి, పుణ్యవతి, సుగుణ, రమేష్, సాయిప్రతాప్, ప్రసాద్‌బాబు పాల్గొన్నారు.



వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-లకిరెడ్డిపల్లె

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని దిన్నెపాడులో జరుగుచున్న వాలీబాల్ సెమీ ఫైనల్ పోటీలను శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో కృషి, పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చునన్నారు. క్రీడల ద్వారా మంచి క్రీడాకారుడికి సమాజంలో గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ విశ్వనాధ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, దిన్నెపాటి గజేంద్ర రెడ్డి, సర్పంచ్ వలీ, ఉప సర్పంచ్ రఫీ, హస్త కళల డైరెక్టర్ హుసేనయ్య, ఎస్‌బిఐ దర్బార్, హబీబ్, పఠాన్ దర్బార్, అంగడి మీరావలి,గుండు, బక్షుల్లా, రియాజ్, ఫయాజ్, ఫైరోజ్, అబ్దుల్ మాలిక్, సద్దాం పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలకేంద్రంలోని గిరిజనబాలుర రెసిడెన్షియల్‌స్కూల్ ఇద్దరువిద్యార్థులు రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు ఎంపికైనట్లు పిఇటి దేశ్‌ముఖ్ సుజావుద్దీన్ తెలిపారు. మదనపల్లి జడ్పిహైస్కూల్ మైదానంలో బుధవారం జిల్లాస్థాయి పోటీలు జరిగాయి. ఇందులో గిరిజన బాలుర రెసిడెన్షియల్ స్కూల్ పదవతరగతి సుదర్శన్ హైజంప్ అండర్-17 లో ప్రథమ స్థానం, లాంగ్ జంప్ అండర్-17 లో ప్రథమ స్థానంలో నిలిచారు. 8వ తరగతి విద్యార్థి ప్రేమ్‌నాథ్ నాయక్ హై జంప్ అండర్-14లో మొదటి స్థానం దక్కించుకున్నారు. వీరిద్దరూ కూడా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 20,21వ తేదీల్లో శ్రీకాకుళం కోడిరామమూర్తి స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నారన్నారు.విద్యార్థులను ఎంఇఒ త్యాగరాజు, ఎంపిడిఒ ఆనంద్‌కుమార్‌లు ఉపాధ్యాయులు అభినందించారు.

క్షయ బాధితులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-వీరబల్లి

క్షయసకాలంలో గుర్తించి పౌష్టికాహారంతో పాటు అంతరాయం లేకుండా మందులు వాడుతూ చికిత్స తీసుకుంటే కోలుకోవచ్చని డాక్టర్ వినయ్‌బాబు, డాక్టర్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం క్షయ బాధితులకు ఉపాధ్యాయులు, సమాజసేవకుడు రామాంజనేయులు రెడ్డి తల్లి పోలుపార్వతమ్మ జ్ఞాపకార్థం బాధితులకు పౌష్టికాహారం అందించడం అభినందదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి పట్ల ఆందోళనకు గురికావాల్సిన అవసరంలేదని వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందచేస్తుందని క్రమం తప్ప కుండా వాడి పౌష్టికాహారం తీసుకుంటే అదుపు చేయవచ్చు అన్నారు. విఆర్‌డిఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మాట్లాడుతూ క్షయ బాధితులకు అండగా నిలిచి ఆత్మ విశ్వాసం కల్పించేందుకు దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహార కిట్ల పంపిణీ తమ సంస్థ ఆధ్వర్యంలో కొనసాగి స్తామన్నారు.కార్యక్రమంలో క్షయ నియంత్రణ అధికారి హరి, శ్రీనివాసులురెడ్డి, ఉదయ్‌రెడ్డి, మల్లేశ్వర్ రావు, తుమ్మల రమేష్, అజయ్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది సుకుమార్, సుబ్బయ్య, ల్యాబ్ అసిస్టెంట్ కల్పన పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు



సంక్రాంతి సంబరాల్లో చిన్నారులు

ప్రజాశక్తి-కురబలకోట

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కురబ లకోట మండలం తాజ్ స్కూల్ పాఠశాలలో పాఠశాల కర స్పాన్డెంట్ ఇస్మా యిల్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నుంచి అధ్యాపకుల వరకు అందరూ సంప్రదాయ తెలుగింటి వస్త్రాలు ధరించి, సంస్కృతి ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు జరుపు కున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమా జంలో తెలుగింటి పండుగైన సంక్రాంతిని భావి తరాలకు అందించడానికి ఇటువంటి సంబరాలు చేస్తూ అందరినీ ఉత్సాహపరుస్తున్నామన్నారు. ముగ్గులపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అంద జేశారు. భోగి మంటలు వేసి, సంక్రాంతి పొంగళ్లు వండి పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రయివేటు పాఠశాల కరస్పాండెంట్ కంటిమహంతి, అశ్వని గురుమోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపు కున్నారు. మండల కేంద్రంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఉమా, సరస్వతి, కళావతి ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద రంగ వల్లులు వేసి చిన్నారులకు పండుగ వాతావరణంపై అవగాహన కలిగేలా విధంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు సంప్రదాయ దుస్తుల్లో ఆకర్ష ణీయంగా నిలిచారు. గాలిపటాల ఎగరవేసి ఆనందాన్ని పంచుకున్నారు.

కోర్టు తీర్పు శిరసా వహించాలి

ప్రజాశక్తి - రామసముద్రం

హైకోర్టు తీర్పును ప్రతి ఒక్కరు శిరసా వహించాలని ఆర్ఐ నాగరాజ అన్నారు. హైకోర్టు తీర్పు అనుసరించి మండల రెవెన్యూ అధికారులుచ, పోలీసు సిబ్బంది గురువారం మండలంలోని కాప్పల్లి రెవెన్యూ పరిదిలోని ఈశ్వరప్ప, శ్రీనివాసులురెడ్డిలకు కొంత కాలంగా భూ సమస్యలపై కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పు ఆదేశాల మేరకు మండల రెవెన్యూ, పోలీసు సిబ్బంది వివాదాస్పద భూమి సర్వే హద్దులు చూపించడం జరిగింది. కార్యక్రమంలో మండల సర్వేయర్ నాగరాజ, ఆర్ఐ నాగరాజ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కన్యమడుగు విఆర్‌ఒగా రూపేష్

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలోని కన్యమడుగు విఆర్‌ఒగా రూపేష్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ విఆర్‌ఒగా పనిచేసిన నరేంద్రరెడ్డి బదిలీపై వెళ్లారు. అప్పటినుండి ఇన్‌ఛార్జ్‌గా వెంకటరమణ బాధ్యతలు నిర్వహించారు. నూతన విఆర్ఒ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.



వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న గ్యాస్ సిబ్బంది

గ్యాస్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-ములకలచెరువు

ములకలచెరువు మండల కేంద్రంలో ఉన్న ఉషశ్రీ ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో గురువారం పాతములకలచెరువు గ్రామంలో గ్యాస్ వాడకం, భద్రతపై గ్యాస్ వినియోగదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాస్ మెకానికల్ ఇంజినీర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులు ముందస్తు తనిఖీ చేసుకోవడం ద్వారా గ్యాస్ ప్రమాదాలను ముందుగానే పసిగట్టి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గ్యాస్ వినియోగించిన వెంటనే రెగ్యులేటర్‌ఆఫ్ చేయాలని సూచించారు. సురక్షా రబ్బరు ట్యాబును నిర్దేశిత గడువులోగానే గ్యాస్ సిబ్బంది ద్వారా మార్పు చేసుకోవాలన్నారు. అనంతరం గ్యాస్ ఏజెన్సీ యజమాని మహేష్ మాట్లాడూతూ ప్రస్తుతం గ్రామ ప్రాంతంలో కూడా ఫైబర్ సిలిండర్ అందుబాటులోకి వచ్చాయని, తద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని అన్నారు. ప్రమాదాలకు ఇది పూర్తిగా సులభంగా ఎత్తగల వచ్చు తక్కువ ధర కలిగి వుంటుందని, అవసరమైన వినియోగదారులు గ్యాస్‌ఏజెన్సీ లో సంప్రదిం చవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్యాస్ వినియోగదారులు ఉపయోగించుకోవాలని నిర్వాహకులు మహేష్ తెలిపారు. కార్యక్రమంలో రవిచంద్ర, మహేష్, సిబ్బంది నరసింహులు పాల్గొన్నారు.

రమణారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే చింతల

ప్రజాశక్తి-గుర్రంకొండ

వైసిపి ఎల్లుట్ల రమణారెడ్డి ద్విచక్ర వాహనంలో పడి గాయాలు కావడంతో గత నెల నుంచి ఇంటికే పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి గురువారం ఎల్లుట్ల గ్రామంలోని రమణారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించారు. క్షేమయోగాలను విచారించారు. తన సహాయం ఎల్లవేళలా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మండల ప్రత్యేక ఆహ్వానితుడు సోమేపల్లి యోగేంద్ర, ఎంపిటిసి రాజగోపాల్, సింగల్ విండ్ అధ్యక్షుడు వెంకట శివారెడ్డి పాల్గొన్నారు



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ ఎన్.వి.మూర్తి

నవరత్న పథకాల అమలుపై డిఎల్‌డిఒ ఆరా

ప్రజాశక్తి-వీరబల్లి


ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాల పథకాలపై డిఎల్‌డిఒ ఎన్.వి. మూర్తి ఆరా తీశారు. మండలంలోని మట్లి, తాటిగుంటపల్లి, పెద్దివీడు, గ్రామ సచివాలయాలను ఆయన గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న నవరత్న సంక్షేమ పథకాల కార్యాశాలను అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. నవరత్నాలు అమలు తీరు వాటిలోని లోటుపాట్లు పై నిశితంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలు ఏయే దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. సచివాలయాలకు వచ్చే వారికి సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరారు. పలుఅభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

ఖాతాదారుల క్షేమమే బ్యాంకు ధ్యేయం

ఎపిబిజి చైర్మన్ రాకేష్

ప్రజాశక్తి - పుల్లంపేట

మండలపరిధిలోని ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకును గురువారం చైర్మన్ రాకేష్‌కశ్యప్ సందర్శించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పుల్లంపేటశాఖ 105 కోట్ల వ్యాపార లావాదేవీలతో రాజంపేట రీజియన్‌లో వ్యాపార వృద్ధులు ప్రథమస్థానంలో నిలిచిందని తెలియ జేశారు. తమ బ్యాంకు నందు కొత్తగా ఆన్లైన్ అకౌంట్ ఓపెనింగ్ ఫిక్స్డ్ డిపాజిట్ సౌకర్యం కల్పించిందని ఫోన్ పే మొదలైన వాటి ద్వారా లక్ష రూపాయల బదిలీ చేసుకోవచ్చని తెలిపారు. తమ బ్యాంకు అన్ని బ్యాంకులు కన్నా డిపాజిట్ లపై అధిక వడ్డీ ఇస్తుందని 666 రోజులకు గరిష్టంగా 7.80 శాతం వడ్డీ ప్రగతి సిరి 400 రోజులు 7.40 వడ్డీ వంటి మంచి పథకాలు ఉన్నాయని ప్రజల చేతనే డిపాజిట్లు చేయిస్తూ తక్కువ వడ్డీతో ప్రజలకే రుణాలు ఇస్తూ దిన దినాభివృద్ధి చెందుతున్న బ్యాంక్ ఆంధ్ర ప్రగతిప్రజల చేతనే డిపాజిట్లు చేయిస్తూ తక్కువ వడ్డీతో ప్రజలకే రుణాలు ఇస్తూ దిన దినాభివృద్ధి చెందుతున్న బ్యాంక్ ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అని ప్రజలకు ఎన్నో విధాలుగా రుణ సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఇంటి రుణాలు వ్యక్తిగత రుణాలు, వ్యవసాయరుణాలు, బంగారు రుణాలు ఎన్నో రుణాలను ఇస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. రైతులు కిసాన్ క్రెడిట్ కార్డ్ లావాదేవీలు సమర్థవంతంగా నిర్వహించుకోవాలని ఆదాయం వచ్చినప్పుడు పంట రుణాల ఖాతాలకు జమ చేసుకోవచ్చని తెలియజేశారు. 2001, జులై 1న లో ప్రారంభించిన పుల్లంపేట శాఖ అన్ని రంగాలలో విశేష ప్రతిభ కనబరిచి 57 కోట్ల డిపాజిట్లు 48 కోట్ల రుణాలు కలిగిన ఎన్‌పిఎ ఖాతాలు లేకుండా ఉండటం గొప్ప విషయంగా సూచించారు. బ్యాంకు మేనేజర్ మూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఖాతాదారుల్లో మెరుగైన సేవలు అందించడమే తమ ధ్యేయమని ఖాతాదారులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా బ్యాంకు సిబ్బంది అందరికీ అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట రీజినల్ మేనేజర్ పివి రమణ, స్థానిక మేనేజర్ మూరి శ్రీనివాస్, సీనియర్ మేనేజర్ భాస్కర్‌రెడ్డి, బ్యాంకుసిబ్బంది, ఖాతాదారులు, డ్వాక్రా మహిళలు, యానిమేటర్లు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేసున్న ఎపిజిబి జిఎం రాకేష్ కశ్యప్

క్రైం కార్నర్

ఘర్షణ : కేసు నమోదు

ప్రజాశక్తి -కలకడ

ఇరువర్గాలు ఘర్షణలు పడి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఎస్ఐ వివరాల మేరకు మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ చలమయ్యగారిపల్లికు చెందిన శ్రీనివాసులు జెండామానువీధిలో తన మామ రవికుమార్ ఫ్యాన్సీ స్టోర్ వద్ద కూర్చుని ఉండగా, అదే సమయంలో,అదే గ్రామానికి చెందిన ఆనంద, అతని భార్య సంధ్య, తమ్ముడుసుదర్శన్, వెంకటరమణలు నలుగురు కలిసి తనను దూషించి, దాడి చేయడంతో రక్తగాయాలయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేశాబు. అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఆనంద కలకడలోని జండామానువీధిలో తన భార్య సంధ్య, తమ్ముడు సుదర్శన్, వెంకటరమణలతో కలిసి తమ ఫ్యాన్సీ స్టోర్ వద్ద కూర్చుని ఉండగా మునగల శ్రీనివాసులు, నాగేష్ ఇద్దరు కలిసి తమపై దాడి చేసి రక్తగాయాలు చేశారని ఫిర్యాదు చేశారని, ఈ మేరకు వీరు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ స్పష్టం చేశారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-పెద్దమండ్యం

మండలంలోని సిద్దవరం పంచాయతీ స్థానిక గ్రామానికి సమీపంలో మామిడి చెట్టు కింద పేకాట ఆడుతున్నట్లు పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్‌కి సమాచారం రావడంతో పేకాట శిబిరాలపై దాడులు చేసి 8 మందిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి వారి వద్ద నుండి 1, 37,200 రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు పెద్దమండ్యం ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం తిరుపాల్ నాయక్, చాను, మధుకర్, నరసింహులు, శ్రీకాంత్ రెడ్డి, కుమార్ రెడ్డి వెంకట ప్రతాప్ రెడ్డి, నరసింహులు ముద్దాయులు వున్నారని అన్నారు. బుజ్జి అనే వ్యక్తి పైన పోలీస్ ప్రొసీడింగ్స్ తయారీంచిన గేమింగ్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట



ప్రమాదంలో గాయపడ్డ యువకుడు

రోడ్డు ప్రమా దంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన బి.కొత్తకోట మండ లంలో చోటు చేసు కుంది. స్థాని కులు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్లెలకు చెందిన డి.సోహెల్ (21) ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా చంద్రమాకులపల్లి వద్ద ఎదు రుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొందని, ఈ ప్రమాదంలో ఆయువకుడికి తీవ్ర గాయాలయ్యాయని, వెంటనే 108 సమాచారం అందించగా చికిత్స నిమిత్తం హుటాహుటిన బి.కొత్తకోటలోని సిహెచ్ సీకి తరలించడం జరిగిందన్నారు. వైద్యులు పరీక్షించి సోహెల్ పరిస్థితి విషమంగా ఉందని, మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి తరలిం చాలన్నారు. వెంటనే ఆ యువ కుడిని సిహెచ్‌సి నుండి మదనపల్లి జిల్లా ఆస్పత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు.